# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం 15 08 2025

సంపుటి 1 సంచిక 107

పేజీలు : 02

UDYAM / TS-09-0148996







# 5 రోజుల ఆదాయం 140 కోట్లు

## ఆర్టీసీకి కలిసి వచ్చిన రాఖీ పండుగ, వరుస సెలవులు

## మహిళలకు ఉచిత ప్రయాణం ఉండటంతో బస్సుల్లో పెరిగిన రద్దీ ..



**దశ, హైదరాబాద్:** తెలంగాణ ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే సుమారు రూ.140 కోట్ల ఆదాయం ఆర్జించింది. రాఖీ పండుగ, వరుసగా 3 రోజులు సెలవులు రావడం ఆర్టీసీకి కలిసి వచ్చింది. మహిళలకు ఉచిత ప్రయాణం ఉండటం వల్ల బస్సుల్లో రద్దీ పెరిగింది. అందుకు తగ్గట్టుగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు వేసింది. సిబ్బందికి సెలవులు రద్దు చేసింది. అలానే ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. అందుకే ఆర్టీసీకి ఇంత భారీగా ఆదాయం వచ్చింది.టీఎస్ఆర్టీసీ అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 5 రోజుల వ్యవధిలోనే 140 కోట్ల రూపాయల ఆదాయం ఆర్జించింది. మరి ఆర్టీసీ ఇంత భారీ ఆదాయం పొందడానికి కారణం ఎంటంటే రాఖీ పౌర్ణమి. అవును రాఖీ పండుగతో పాటుగా గత వారం వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో.. చాలా మంది సొంతూళ్లకు పయనం అయ్యారు. పండగ రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ ప్రత్యేక బస్సులు కూడా నడిపింది. దీంతో పాటుగా ఈ ప్రత్యేక బస్సుల్లో టికెట్ ధర మీద 50 శాతం పెంచింది. దీంతో 5 రోజుల వ్యవధిలోనే ఆర్టీసీ.. రూ.140 కోట్ల ఆదాయం పొందింది.రాఖీ పౌర్ణమి, అలానే వరుస సెలవులను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులు నడపింది. దీని వల్ల భారీ ఆదాయం సాధ్యమైంది. ప్రస్తుతం తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండటంతో బస్సుల్లో రద్దీ పెరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పండుగల వేళ ఆర్టీసీ అదనపు బస్సులు వేసింది. సిబ్బంది సెలవులు రద్దు చేసి అందరూ పనిచేసేలా చూసింది. దీంతో భారీ ఆదాయం ఆర్జించింది. వాస్తవానికి ఆర్టీసీ ఒక్క రోజు ఆదాయం 911 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. పండుగల వేళ 15 కోట్ల రూపాయల వరకు ఉంటుంది. కానీ ఈసారి రాఖీ సందర్భంగా ఇది రోజుకు 27 కోట్ల రూపాయలకు పైగా ఆర్జించింది.రాఖీ పౌర్ణమి సందర్భంగా టీఎస్ఆర్టీసీ గురువారం నుండి సోమవారం వరకు ఐదు రోజుల్లోనే రూ.140 కోట్లు ఆర్జించింది. ఈ ఐదు రోజుల్లో ఆర్టీసీ సిబ్బంది సెలవులు కూడా తీసుకోకుండా అవిశ్రాంతంగా పనిచేసి 3.07 కోట్ల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చారు. అన్ని బస్సులు కలిపి ఏకంగా 2.10 కోట్ల కిలోమీటర్లు తిరిగాయి. ఒక్కో బస్సులో యావరేజ్‌గా 110 శాతం ఆక్యుపెన్సీ రేషియో నమోదైనట్లు అధికారులు తెలిపారు.రాఖీ సందర్భంగా ఈ 5 రోజుల్లో కండక్టర్లు జారీ చేసిన 3.07 కోట్ల టికెట్లలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే జీరో టికెట్లే 2.09 కోట్లు ఉన్నాయి. వీటి విలువ రూ.76 కోట్లు. ఈ డబ్బును ప్రభుత్వం ఆర్టీసీకి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

# ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం



**దశ, న్యూ డిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే టీసీఎస్, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా వంటి పలు దిగ్గజ ఐటీ సంస్థలు పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే.తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ సాఫ్ట్‌వేర్ సంస్థ ఒరాకిల్ ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. తన క్లౌడ్ విభాగంలో ఉన్నత స్థాయి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని తొలగింపులు చేపట్టినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ఏఐకి పెద్ద పీట వేస్తూ.. 500 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకునేందుకు వీలుగా సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, ఎంత మంది ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం పడిందన్న విషయంపై మాత్రం క్లారిటీ లేదు. కాగా, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి క్లౌడ్, డేటా సెంటర్ల దిగ్గజాలు ఏఐ మోడల్స్‌పై ఆధారపడటానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో పెరుగుతున్న నిర్వహణ వ్యవయాలను నియంత్రించేందుకు వీలుగా ఉద్యోగుల తొలగింపు చేపడుతున్నాయి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది దాదాపు 15 వేల మందిని తొలగించింది. ఇక అమెజాన్ 2022 నుంచి ఇప్పటి వరకూ 27 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# చోరీ ఫిర్యాదుతో రైతు ఆత్మహత్య

**దశ, కోదాడ:** మునగాల మండల కేంద్రంలో గడ్డి మందు తాగి సిరికొండ రాజష్ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బావి మోటార్ స్టార్టర్ దొంగతనం జరిగిందని మునగాల పోలీస్ స్టేషన్ లో వెంకట్ రెడ్డి అనే రైతు పిర్యాదు చేసాడు. దాంతో మునగాల ఎస్ఐ ప్రవీణ్ విచారణ నిమిత్తం కానిస్టేబుల్ ని రాజేష్ ఇంటికి పంపించాడు. ఇంట్లో ఉన్న రాజేష్ ని స్టేషన్ కి తీసుకెళ్లే క్రమంలో మార్గమధ్యంలో రాజేష్ ని వదిలి వెళ్లాడు. తను ఎలాంటి దొంగతనం చేయలేదని పలు మార్లు చెప్పిన ఎస్ఐ వినిపించుకోలేదు. విచారణ పేరుతో పరువు తీశారని మనస్థాపంతో పొలం వద్ద రాజేష్ గడ్డి మందు తాగాడు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ట్రీట్మెంట్ జరుగుతుండగా రాజేష్ మృతి చెందదు. రాజేష్ మృతి కి దేవరం వెంకట్ రెడ్డి,మునగాల ఎస్ఐ ప్రవీణ్ కారణమని బంధువులు ఆరోపిస్తున్నారు.

# ఆయుధాలు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

## చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు: రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



**దశ, ఎల్బీనగర్:** నగరంలో దేశీయ తయారీ తుపాకులను విక్రయించడానికి ప్రయత్నిస్తున్న బీహార్ రాష్ట్రానికి ఇద్దరిని గురువారం రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి మూడు తుపాకులు, పది బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ లోని క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని ఔరంగాబాద్, థానాకు చెందిన శివకుమార్(32) కూలిగా పని చేస్తున్నాడు. ఉపాధి కోసం హైదరాబాద్ లోని పెద్ద చల్లపల్లిలో నివాసం ఉంటున్నాడు. ఇతడు గంజాయి కేసులో నిందితుడు. సులభంగా డబ్బు సంపాదించాలని ఇందుకు కోసం బీహార్ లో తయారు చేసిన తుపాకులను హైదరాబాద్ లో విక్రయించాలని పథకం వేశాడు. ఇందుకోసం తన ప్రాంతానికి చెందిన తుపాకుల తయారీ నిపుణుడు, బావమరిది కృష్ణ పాశ్వాన్(28) ను సంప్రదించాడు. ఇందుకు ఒప్పుకున్న కృష్ణ పాశ్వాన్ తాను తయారు చేసిన మూడు తుపాకులు, పది బుల్లెట్లు తీసుకుని రోడ్డు మార్గంలో హైదరాబాద్లో ఉంటున్న శివకుమార్ వద్దకు చేరుకున్నాడు. చర్లపల్లి రైల్వే స్టేషన్ పరిసరాల్లో తుపాకులను విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న మల్కాజిగిరి ఎస్వోటీ పోలీసులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఎవరైనా అక్రమంగా ఆయుధాలు దాచుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్స్ ఉన్న ఆయుధాలను పోలీస్ స్టేషన్ అప్పగించాలని సీపీ సుధీర్ బాబు సూచించారు.


# రామన్న 24 గంటలు కీలకం: మంత్రి పొంగులేటి

**దశ, రంగారెడ్డి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** వచ్చే 3 రోజులలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో వర్ష పరిస్థితులలో చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, వాతావరణ సూచన మేరకు వచ్చే 3 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురువనున్న నేపథ్యంలో రానున్న 24 గంటలు అత్యంత కీలకమైన సమయమని, ప్రజల రక్షణ దిశగా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మంగళవారం రాత్రి జిల్లాలోని భీమిని, కన్నెపల్లి, తాండూర్, బెల్లంపల్లి మండలాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వాగులు, ఒర్రెలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో 5 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. లో లెవెల్ కాజ్ వేల వద్ద ప్రజలు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం రాబోవు మూడు రోజులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అప్రమత్తత చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# ఓట్ల మార్ఫింగ్ తోనే అధికారంలోకి బీజేపీ : మహేష్ గౌడ్



**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట రాజకీయంగా చైతన్య వంతమైనదని, కాంగ్రెస్ పార్టీకి సూర్యాపేట కంచుకోట లాంటిదని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తూ సూర్యాపేటలో ఆగిన పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్,టూరిజం బోర్డ్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడానికి ఓటర్లని, ఓట్లని మార్ఫింగ్ ప్రక్రియ చేసి తీవ్రమైన నేరం చేసారని అన్నారు. ఓట్లు మార్ఫింగ్ పై దేశవ్యాప్తంగా నిరసనలు కార్యక్రమాలు చేపడతామన్నారు. శ్రీ రాముని పేరు మీద ఓట్లు అడుగుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. పేదల అభివృద్దే ద్యేయంగా రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ కి స్వాగతం పలికిన వారిలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వెంకన్న నాయక్, బంటు చొక్కయ్య గౌడ్, వల్దాస్ దేవేందర్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్ తదితరులు ఉన్నారు.

# వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి: కలెక్టర్ తేజస్

**దశ సూర్యాపేట ప్రతినిధి:** అతి భారీ వర్షాలు కురిసిన జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు లతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని శాఖల అధికారులు 24 గంటలపాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని బుధవారం 17 మంది ఫోన్ చేసి సమస్య తెలుజేయగా అన్ని పరిష్కరించామని ఇలాగే అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ మరో 48 గంటలు ప్రజలకి అందుబాటులో ఉండాలని అన్నారు.

# భగవాన్ సింగ్ ఆశయాలను కొనసాగించాలి: రామచంద్రనాయక్



**దశ సూర్యాపేట ప్రతినిధి:** లునావత్ భగవాన్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క గిరిజన బిడ్డ పాటుపడాలని డిప్యూటి స్పీకర్ డాక్టర్ రామచంద్రు నాయక్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట మండల పరిధిలోని రాజానాయక్ తండా టోల్గేట్ వద్ద లునావత్ భగవాన్ నాయక్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భగవాన్సింగ్ పార్టీలకతీతంగా సూర్యాపేట పరివాహక ప్రాంత ప్రజలను కులమతాలకతీతంగా గౌరవించేవాడని అన్నారు. ఆయన తన పిల్లలతోపాటు తండాలో ఉన్నటువంటి ప్రతి గిరిజన విద్యార్థులను బైట్ బై స్కీం కింద ప్రవేట్ పాఠశాలలో, కళాశాలలో చదువు కోసం ప్రోత్సహించి చేర్పించేవాడన్నారు. అన్ని పార్టీల వారిని గౌరవించే సంస్కృతి నేర్పిన గొప్ప వ్యక్తి అన్నారు. ఏది ఏమైనా ఆయన ఆశయాలు ఎప్పటికీ కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, పెద్దిరెడ్డి రాజా, డాక్టర్ సునీల్, డాక్టర్ గిరిధర్ నాయక్, రాజు నాయక్, శాంతాబాయి, పాండు నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కీళ్ల సమస్యలకు వైద్యులను సంప్రదిస్తే సంపూర్ణ ఆరోగ్యం: అజారుద్దీన్




**దశ, హైదరాబాద్ :** ప్రస్తుత యాంత్రిక జీవనశైలిలో అనేకమంది కీళ్ల సమస్యతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, వీటిని ప్రాథమిక దశలో గుర్తించి ఆర్థోపెడిక్ వైద్యులను సంప్రదిస్తే, కీళ్ల సమస్య శాశ్వతంగా రూపుమాపుతుందని, భారత మాజీ క్రికెటర్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నాంపల్లి కేర్ ఆస్పత్రి నేతృత్వంలో కీళ్ల సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన, అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మహమ్మద్ అజారుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన ను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఏర్పాటు సమావేశంలో అజారుద్దీన్ మాట్లాడుతూ.. నేను క్రికెట్ క్రీడాకారున్ని, బలమైన ఎముకలు, ఆరోగ్యకరమైన కీళ్ల, విలువ ఏమిటో తాను ప్రత్యక్షంగా చూశానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా కీళ్ల సమస్యలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సంబంధించిన గోడప్రతులను, అజారుద్దీన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు, కార్యక్రమంలో, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ మధు, డాక్టర్ ఆశిష్ మాతూర్, డాక్టర్ సంతోష్, డాక్టర్ కంనల్ ప్రభాకర్,, పలువురు ఆర్థోపెడిక్ వైద్యులు రోగులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దశ
నిజం.. నిర్భయంగా..

02
శుక్రవారం
15-8-2025
WWW.
DASHANEWS
.COM



# ముంపు ప్రాంతాలను పర్యటించిన తహసిల్దార్

❖ లోతట్టు ప్రాంతాలలో ఇండ్లను ఖాళీ చేయాలని సూచన

**దశ, అబ్దుల్లాపూర్ మెట్:** అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలో ముంపు గ్రామాలను అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి తన సిబ్బందితో గురువారం పర్యటించారు. బాటసింగారం గ్రామంలో గుడ్డి బావిని సందర్శించి పక్కకు అనుకొని ఉన్న ఇంటిని ఖాళీ చేయమని సూచించారు. అలాగే బాటసింగారం నుంచి మజీద్ పూర్ వెళ్లే వంతెన పై వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో .. ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా బార్కెట్ల తో రోడ్డు క్లోజ్ చేయాలని పంచాయతీ సెక్రటరీ రాంబాబుకు, అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ అధికారులకు కూడా తెలియజేశారు. అలాగే చిన్నరావిరాల, గువ్వలేటి తదితర ప్రాంతాలను పరిశీలించారు. వర్షాభావ పరిస్థితులను తెలుసుకున్నారు. అలాగే పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ మర్పల్లి వద్ద మూసీ ప్రవాహాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ లు రాము, ఇంద్రాణి, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్ట్ - స్వయం పాలన

పంద్రాగస్ట్
దేశానికి పర్వదినం
పరాయి పాలననుండి విముక్తి
స్వయం పాలనకు నాంది

ఎందరో త్యాగధనులు
ప్రాణాలను అర్పించినారు
ఆస్తులను పోగొట్టుకున్నారు
అనాధలైనారు, జైలుకెళ్లినారు

వారి ఆశ నెరవేరింది
ఆశయం సిద్దించింది
స్వాతంత్ర్యము వచ్చింది,
ఎర్రకోటపై తిరంగ్ జండా
ఎగిరింది
పంద్రాగస్ట్ చరిత్రలో నిలిచింది

వాడ, వాడన
పల్లె, పట్నం, నగరం
దేశమంత పండుగ
దేదీప్యమానంగా ఆ వేడుక
జరుగుతుంది

గతాన్ని నెమరేసుకుంటు
భవిష్యత్ అంచనా వేస్తు
అభివృద్ధి బాటలో నడుస్తు
పేదరిక నిర్మూలనకుపాటుబడుతు

అన్ని వర్గాలకు సుపరిపాలన
అందిస్తు,
అన్ని రంగాలలో
ముందుకెలుచు,
ప్రభుత్వాలు చేసే ప్రయత్నం
అభినందనీయం, ఇతర
దేశాలకు అది ఆదర్శనీయం

జనాభాకనుగుణంగా
ఇంకను సౌకర్యాలు
మెరుగుపరిచి
విద్యా, వైద్యాన్ని ఉచితంగా
అందించి,
ఉద్యోగ కల్పన, గృహవసతి
కలిపించాలి

ప్రతి ఏటా పంద్రాగస్ట్
పరిపాలనలో కొత్త పుంతలు
ప్రజల జీవన శైలిలో మార్పులతొ
అభివృద్ధి పదములో సాగాలి.

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

# సమయానికి రాని వైద్యులు...
# ఆందోళనలో రోగులు

❖ డాక్టర్ మందులు రాయకున్నా మందులిస్తున్న వైనం

❖ ఫీల్డ్ లో ఉన్నామంటూ సమయాపాలన పాటించని వైద్యులు

❖ మన్సురాబాద్ పిహెచ్సిలో నిత్యం ఇదే తంతు

❖ చర్యలు చేపట్టాలని ఉన్నతాధికాలని కోరుతున్న స్థానికులు

❖ మన్సురాబాద్ డివిజన్ పరిధిలో డెంగ్యూ కలకలం..?







**దశ, రంగారెడ్డి:** సమయపాలన పాటించకుండా ఫీల్డ్ లో ఉన్నామంటూ కాలం వెళ్ళదిస్తూ రోగులతో చెలగాటమాడుతున్న వైద్యుల నిర్వాకం. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ పరిధిలోని మనసురాబాద్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిత్యం జరుగుతున్న తంతు ఇది. వైద్యులు మందులు రాయకపోయినా రోగులకు ఇష్టాను రీతిలో మందులను ఇస్తూ సిబ్బంది తమ ప్రతిభ చూపుతున్నారు. వైద్యులు ఎప్పుడు వస్తారని ప్రశ్నిస్తున్న రోగులకు ఫీల్డ్ లో ఉన్నారని వచ్చేవరకు వెయిట్ చేయండి లేదంటే మేము ఇచ్చిన మందులు తీసుకువెళ్లండి అంటూ హెల్త్ ఆఫీసర్ ను వెనకేసుకొస్తున్న సిబ్బంది వ్యవహారంతో రోగులు, ప్రజలు విసుగెత్తిపోతున్నారు. మనసురాబాద్ సౌత్ ఎండ్ పార్క్ పరిధిలో ఉన్న ఈ పిహెచ్సి సెంటర్లో సిబ్బంది అంతా సమయానికి వస్తున్నప్పటికీ వైద్యులు మాత్రం సమయానికి రావడం లేదు. పేద రకాల జబ్బులతో ఇబ్బందులు పడుతూ ఉదయాన్నే వస్తున్నప్పటికీ సమయానికి రావాల్సిన డాక్టర్ మాత్రం రోజూ గంటకు పైగా లేటుగా వస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పరీక్షలు కూడా సరైన రీతి లో చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డాక్టర్లు ఒక్కో సారి సమయానికి రారు కాబట్టి ఎలాగు రోగులకు మందులు ఇవ్వాల్సి వస్తుందని అదేవిధంగా వైద్యులు రాకుండా ఉన్న సమయాల్లో రోగులు వెయిట్ చేయకపోతే తామే మందులు ఇస్తామని స్వయంగా సిబ్బంది చెప్పడం వింటుంటే రోగులకు నాణ్యమైన వైద్యం ఏ విధంగా అందుతుందో ఇట్టే అర్థమవుతుంది అని స్థానికులు వాపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు ఇటువంటి నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుల కారణంగా నీరు గారు పోతుందన్న విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారు జోక్యం చేసుకొని సమయానికి వైద్యులు వస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

### మనసురాబాద్ డివిజన్ పరిధిలో డెంగ్యూ కలకలం...?

ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాధులకు తోడు ఓ మహిళా కు డెంగ్యూ సోకినట్లు సమాచారం. మనసురాబాద్ డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ కాలనీలో ఓ మహిళకు డెంగీ వచ్చినట్టుగా విశ్వసనియా సమాచారం. కాగా ఈ విషయాన్ని స్థానిక స్థానిక వైద్యులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారో లేదో వైద్యులు స్పష్టత ఇవ్వలేకపోతున్నారు.

పైగా డెంగ్యూ సోకిన ప్రాంతాలను తాము సందర్శించి సానిటైజేషన్ చేస్తున్నామని వివరణ ఇస్తున్నారు. ఇప్పటికైనా సీజన వ్యాధుల పట్ల వైద్యులు రోగులకు అవగాహన కల్పిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ అధికారి ని వివరణ కోరగా వివరాలన్నీ తమ పై అధికారులకు నివేదిక ఇస్తామని వివరిస్తున్నారు.

# మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

❖ తహసిల్దార్ సతీష్ కుమార్

❖ తహసిల్దార్ కు పుస్తకాలు బహుకరించిన మాజీ ఆర్మీ జవాన్



**దశ, మంచిర్యాల / మందమర్రి :** దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని, మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని మండల తహశీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్, ప్రస్తుతం సింగరేణి ఏరియా ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పిహాల్వన్ స్వయంగా రచించిన రెండు పుస్తకాలను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు బహుకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఆర్మీ జవాన్ గా దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో సైతం పాల్గొని, తరగని అదే దేశభక్తితో ప్రజలందరూ దేశం కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొనేలా, ప్రతి ఒక్కరిలో దేశంపై అభిమానం కలిగేలా తన రచనలతో స్ఫూర్తి కలిగించడం అభినందనీయమని కొనియాడారు. మండల తహశీల్దార్ సతీష్ కుమార్ కు తాను రచించిన ఐదు పుస్తకాలు నుండి రెండు పుస్తకాలు, బూంద్ బూంద్ ఖూన్ దే గయే, భారత్ మాతా కీ గోద్ మే అను తాను రచించిన రెండు పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ పిహాల్వన్ సతీమణి రాణి పిహాల్వన్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలతో పాటు, ప్రైవేట్ స్కూళ్ల ఓపెన్ చేయాలి..



**దశ, ఓయూ:** పాఠశాల విద్యార్థుల, ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటు వంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలను ఉదయం తొమ్మిది గంటలకు ఓపెన్ చేయాలని ఓయూ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గడ్డం శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలతో పాటు, ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు పాఠశాలలను ఉదయం 9 గంటలకు కాకుండా, ఎనిమిది గంటలకే తెరవడం వల్ల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని మండిపడ్డారు. దాంతో విద్యార్థులు అనేక శారీరక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ఒక్కొక్క గురుకుల విద్యాలయంలో సుమారుగా 300 మంది విద్యార్థులు ఒక్కసారిగా వారి కాలకృత్యాలు తీర్చుకొవడానికి సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం తో అనేక రకాల ఇబ్బందులు పడుతూ చాలామంది స్నానం కూడా చేయకుండా పాఠశాలలకు వస్తున్న సందర్భాలు ఉన్నాయన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దీనిపైన సమీక్ష చేసి ఉదయం తొమ్మిది గంటలకు స్కూలు ప్రారంభించే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## హయత్ నగర్ లో బిర్లా ఓపస్ పెయింట్స్ షో రూమ్ ప్రారంభం



**దశ, హయత్ నగర్:** హయత్ నగర్ లో శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ పెయింట్ గ్యాలరీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిర్లా ఓపస్ పెయింట్స్ షోరూమ్ ను స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి మరియు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం ప్రారంభించడం జరిగింది. గృహ నిర్మాణానికి అవసరమైనటువంటి బిర్లా కంపెనీ కి చెందిన నాణ్యమైన పెయింట్లు,పుట్టి లు సులభమైన ధరలకు అందించేందుకు ఈ షో రూమ్ ఏర్పాటు చేయటం జరిగిందని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిర్లా ఓపస్ పెయింట్స్ షో రూమ్ యజమాని మధుసూదన్ గౌడ్ తెలిపారు.

## యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్స్‌పై పోలీసుల అవగాహన

**దశ, హుజూరాబాద్:** నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనిపై అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ పోలీసులు సూచించారు. పెరుగుతున్న డ్రగ్స్ వాడకం, ర్యాగింగ్, మరియు గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు వాటిల్లుతోందని, ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు. ఈ ప్రమాదాల గురించి విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హుజూరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారులపైన, ముఖ్య కూడళ్లలో పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## మాడల్ చెరువులోని ఓపెన్ జిమ్ తరలించాలని వినతి



**దశ, హుజూరాబాద్:** హుజూరాబాద్ పట్టణంలోని మాడల్ చెరువు వద్ద గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రజల సౌకర్యార్థం వేరే చోటుకు తరలించాలని ప్రజా సంఘాల నాయకులు, మాజీ అంబేద్కర్ కమిటీ చైర్మన్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ ఖాలీద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. మాడల్ చెరువు 2వ, 17వ వార్డులకు అనుసంధానంగా ఉందని, అయితే చెరువులో ఎల్లప్పుడూ నీరు నిలిచి ఉండటం వల్ల అక్కడ ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రజలకు నిరుపయోగంగా మారిందని ఆయన తెలిపారు. ప్రజలు ఈ జిమ్‌ను ఉపయోగించుకునేలా, దీనిని జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రాంతానికి తరలించాలని ఆయన కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఓపెన్ జిమ్ సామాగ్రిని 2, 17 వార్డుల ప్రజలు ఉపయోగించుకునే విధంగా వేరే చోటు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు

# మహా ధర్నాను విజయవంతం చేయండి




**దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) ను రద్దుచేసి, పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహించూ మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పిఆర్టియు టిఎస్) కాసీపేట మండల శాఖ అధ్యక్షుడు గంప శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లాలోని కాసీపేట మండలం ధర్మరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ ఆధ్వర్యంలో మహా ధర్నా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల భద్రత, భరోసా కు ముప్పుగా పరిణమించిన సిపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 1న హైదరాబాద్ ఇందిరా పార్కులో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పిఆర్టీయు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి సారధ్యంలో నిర్వహించు మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# వార్షిక పాస్ సదుయాపాన్ని వాహనదారులు వినియోగించుకోవాలి

❖ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి :** జాతీయ రహదారుల సంస్థ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కల్పించిన వార్షిక పాస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జాతీయ రహదారుల సంస్థ మంచిర్యాల పిఐయు డిప్యూటీ మేనేజర్ (టెక్) హర్షకుమార్ గుప్తా, అధికారులతో కలిసి వార్షిక పాస్ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వార్షిక రుసుము 3 వేల రూపాయలతో 200 ఉచిత టోల్ ప్రవేశాల అనుమతి సదుపాయాన్ని జాతీయ రహదారుల సంస్థ విడుదల చేసిందని, దేశంలోని జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవేలపై వర్తించేలా ఆగస్టు 15వ తేదీ నుండి అమల్లోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో తిరంగా యాత్ర..



**దశ, హుజురాబాద్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో గురువారం బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేసి పుష్పగుచ్ఛాలు అలంకరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పదవిదారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.